

వివరాలు మెయిన్‌లో...

పైన జై శ్రీరాం.. లోపల రిజర్వేషన్లకు రాం రాం..


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ అప్రమత్తంగా నిర్వహించాలి



కలెక్టర పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్‌లోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్బంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు. ఈ సంధర్బంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని , ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిబంధనల మేరకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. పివోలు, ఏపివోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు 8166 మంది, 5457 మంది పోలీస సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించేందుకునేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ మేరకు ఓరు ఫెసిలిటేషన సెంటర్‌లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్ పాల్గొన్నారు.

### హోం ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షణ

85 సంవత్సరాలు దాటిన వయోవృద్దులు, దివ్యాంగులు హోం ఓటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని మంకమ్మతోటలో హోం ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పరిశీలించారు. వొత్తూరి జగన్నాథం అనే వృద్దుడు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సిబ్బది వెళ్లి ఈ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎన్నికల సాధారణ పరిశీఈలకులు పరిశీలించారు. ఓటింగ్‌కు సంబంధించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్దులు, దివ్యాంగుల సౌకర్యార్ధం హోం ఓటింగ్ సౌకర్యం ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 85 సంవత్సరాలు దాని వయోవృద్దులు 591 మంది, దివ్యాంగులు 1010 మంది ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ ,మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాల్లో 36 రూట్లలో 25 టీంలు హోం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ ప్రక్రియ ఈ నెల 3వ తేదీ నుంచి ఆరో తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. మిగిలిపోయిన వారికి 8వ తేదీన అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటికే సిబ్బంది వచ్చి ప్రక్రియ చేపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ తదితరులున్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి కూలీల రేట్లు పెంచుతాం



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దుద్దిళ్ల శ్రీను బాబు

**ప్రజాపక్షం/ముత్తారం :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు చేయడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దుల శీను బాబు అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశం కి వెళ్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగ ఉపాధి హామీ పని ప్రదేశాల వద్దకు వెళ్లి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అమలు పరిచిన గ్యారెంటీలను వివరిస్తూ, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని శ్రీనుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రొడ్డం వాగులో రెచ్చిపోతున్న ఇసుక తోడేళ్ళు

✻ పట్టింపు లేని రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండలంలోని అనంతారం గ్రామంలోని రోడ్డం వాగు రోజురోజుకు ఫేమస్ అవుతుందని అంటున్న అనంతారం, గుట్రజ్ పల్లె గ్రామల ప్రజలు. అనంతారం గ్రామంలోని రోడ్డం వాగు లోని ఇసుక దందా నిత్య పండగే నిన్నోడు కొట్టే అన్నట్టుగా నిత్యం అక్రమంగా ఇసుక రవాణా సమయంతో సంబంధం లేకుండా కొనసాగుతుందని ఇరు గ్రామల ప్రజలే ఆరోపిస్తున్నారని తెలిసింది. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు ఇసుకకు వేలల్లో వసూలుచేస్తున్నారని గ్రామల, పట్టణాల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం తరుపున ఇసుక డంపు ఏర్పాటు చేయగా, సక్రమంగా ఇసుక రవాణా చేసుకోకుండా దొంగా ఇసుక దందాలు చేసే ట్రాక్టర్ యజమానులు వాళ్ల కడుపు కొట్టుకొని కూడబెట్టుకున్న గ్రామలు, పట్టణాలలో ఇండ్లు కట్టుకునే మధ్యతరగతి కుటుంబాల పొట్ట కొడుతున్నారని వాళ్ళు ఆగ్రహిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో విచ్చలవిడిగా అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుందని అంటున్నారు.

### పట్టింపు లేని రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు :

జగిత్యాల మండలంలోని అనంతారం, గుట్రాజ్ పల్లె గ్రామాలను అనుకొని రొడ్డం వాగులోని ఇసుకను అనంతారం, గుట్రాజ్ పల్లె రెండు గ్రామాల ట్రాక్టర్ యజమానులు కలిసి వల్ల ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక రవాణాను జోరుగా



కొనసాగిస్తున్నారని ఇరు గ్రామల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. సమయం సందర్భంతో పని లేకుండా అక్రమ ఇసుక రవాణా సాగుతుందని పలు మార్లు ట్రాక్టర్ నెంబర్ ప్లేట్స్ స్పష్టంగా కనిపించే ఫొటోలతో సహా పత్రికలలో కథనాలు వచ్చిన కూడా అధికారులు అ ట్రాక్టర్ ఎవరికి సంబంధించినవి అని అరా తీయకపోవడం వారి అసమర్ధ పనితిరుకి ప్రత్యేక సాక్షంగా కనిపిస్తుందని, పత్రికలో వచ్చిన ప్రతిసారి అధికారులు నామమాత్రంగా ఒకటి, రెండు రోజులు వాగు చుట్టు తిరిగిపోవడం తర్వాత మర్చిపోవడం మామూలేగా అని అంటున్నారు గ్రామాల ప్రజలు. ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని రెవెన్యూ, పోలీసులకు సమాచారం రావడంతో పలు మార్లు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగినప్పటికీ ఇసుక దందాలు చేసేవారిలో ఎలాంటి మార్పులు రావడం లేదంటే రెవెన్యూ, పొలీస్ శాఖ శ్రద్ద చూపడం లేదని అర్థం అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు క్రింది స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేయడంలో విఫలమవుతున్నారు అని సమాచారం. వాగులోని ఇసుకను తీసుకువచ్చి జగిత్యాల అర్బన్, రూరల్ గ్రామాల పొలిమెరాలలో, పొలలో డంపులుగా పోస్తున్నారని ఒక్క గ్రామంలో పదికి పైగా ఇసుక డంపులు ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుంది. జగిత్యాల అర్బన్, రూరల్ గ్రామాలలో ఒక్కో గ్రామంలో పదికి పైగా ఇసుక డంపులు ఉన్నగాని అధికారులు వాటిపై దాడులు చేసిన దాఖలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని చెప్తున్నారు. ఇసుక దందాను చేసేవారిలో ఎక్కువగా జగిత్యాల అర్బన్, రూరల్ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ, ప్రస్తుత ఎంపిటిసిలు, మాజీ ఉప సర్పంచులు ఉన్నారని ప్రజలు వాపోతున్నారు.

### పలుశాఖల అధికారులకు సమాచారం ఇవ్వగా.....

జగిత్యాల రూరల్ తహసీల్దార్ రాంమోహన్ కు సమాచారం ఇవ్వగా వారికి సరిపోయేంత సిబ్బంది వారి కార్యాలయంలో లేరాని ఉన్నవారు ఎన్నికల విధులలో ఉన్నారని సమాధానం ఇవ్వడం అంతుచిక్కకుండా ఉందన్నారు. జగిత్యాల రూరల్ పోలీసు అధికారులకు పలుమార్లు సమాచారం ఇవ్వగా రెండు సార్లు ఇసుకను తరలించే ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేసారని మాత్రమే సమాచారం అంతే. ఇకనైనా రెవెన్యూశాఖ, పోలీసుశాఖ అధికారులు అక్రమం ఇసుకను అరికట్టేవిధంగా శ్రద్ద చూపితే నిర్మాణాలు చేసుకొనే మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేసినవారు అవుతారని వారు తెలిపారు.

## 5న మూడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ప్రజాపక్షం/మంచిర్యాల** : ఈ నెల 5వ తేదీన మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో 5వ తేదీన సాయంత్రం 5 గం లకు మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగనుందని, ఈ సమావేశానికి జిల్లాలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 5న బిఆర్‌ఎస్ ముఖ్యనేతల, కార్యకర్తల సమావేశం

### ఎంఎల్‌సి దండే విఠల్



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్** : పెంచికల్ పేట్ మండల ముఖ్య నేతల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 5 న సాయంత్రం 6 గంటలకు పెంచికల్ పేట్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపి అభ్యర్థి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కొందరు ముఖ్య కార్యకర్తలకు సమావేశ నిర్వహణ కోసం చెయ్యవలసిన కార్యాచరణను వివరించారు. అనంతరం సమావేశం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించి సమావేశానికి పెంచికల్‌పేట్, దహేగాం మండలాల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. వారి వెంట నాయకులు బిట్టి శ్రీనివాస్, కృష్ణ, శంకర్ గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్, తిరుపతి, మహేష్, చిన్నయ్య, శ్రీకాంత్, శేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/ఇచ్చోడ** : ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలనీ కోరుతూ ఆ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని అడెగామ (కే) గ్రామంలో ఉపాధి హామీ పథకం చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచా రం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేని నాయకులు ఓటర్లతో పేర్కొన్నారు. అనంతరం బీమ న్న గుట్ట కాలనీలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు మైమూద్‌ఖాన్, నాయకులు కళ్లెం నారాయణ రెడ్డి, ఆశన్న, పోతారెడ్డి, కొత్తూరి లక్ష్మణ్, ముస్తాఫా, భాస్కర్, నరేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డిని సంపూర్ణ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం / సారంగాపూర్** : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల, రేచపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి చరిశరెడ్డి, హరిత రెడ్డి, సరిత రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం తాటిపర్తి చరిశ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని సంవత్సరంలో వంద రోజులైన పని కల్పించి బీద ప్రజలు పస్తులు ఉండకుండా చూడాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పేద ప్రజలకు మేలు జరగాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాటిపర్తి జీవన్ రెడ్డిని సంపూర్ణ మెజార్టీతో గెలిపించాల్సిందిగా చరిశ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపిపి కోల జమున శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రా రాంచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు డా. శైలందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు బొడ్డుపల్లి రాజన్న, ఏడుమల్ల జయలక్ష్మి రెడ్డి, ప్రసాద్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, డైరెక్టర్లు కోశవేని రాజేందర్, తోట మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు ముద్దం చిరంజీవి, బొడ్డుపల్లి శంకర్, నాయకులు వాసం శ్రీనివాస్, బేర మహేష్, ఆశది హరీష్, రవి, రాము, శ్రీనివాస్, జలపతి, రాజేశం, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అతూల్ కుమార్ అంజాన్ మృతి రైతాంగ పోరాటాలకు తీరని లోటు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతూల్ కుమార్ అంజన్ అకాల మృతి రైతాంగ పోరాటాలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో అతూల్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా సృజన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్దాంతాలకు ఆకర్షితులై క్షత్రియ కులంలో సంపన్న కుటుంబంలో పుట్టి అతూల్ కుమార్ చిన్నతనంలోనే విధ్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని విధ్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా పని చేసి విధ్యార్థి యువజన రంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి సిపిఐలో జాతీయ నాయకత్వ స్థాయి వరకు ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసంఘాలపై దృష్టి సారించి అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం, గిట్టుబాటు ధర అమలు కోసం, స్వామినాథన్ సిఫారసుల అమలు కోసం దేశవ్యాప్తంగా పోరాటాలు చేసి లక్షలాది మంది రైతులకు అండగా నిలిచారన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెస్తే నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులను వారి పంట పొలాల్లో కూలీలుగా మార్చవద్దని ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన వీరోచిత పోరాటంలో సంయుక్త కిసాన్ మోర్చాగా ఏర్పడి రైతుచట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిని అశోక్, నాయకులు ఎగుర్ల మల్లేశం, శ్రీనివాస్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి** : కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుర్గం రవీందర్ అన్నారు. శుక్రవారం గోలేటి లోని ఉపాధి హామీ పని స్థలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసారని అన్నారు. జన్ ధన్ అకౌంట్ లు ఓపెన్ చేసి నల్లధనం వెనక్కి తీసుకొచ్చి అకౌంట్లల్లో వేస్తానన్న డబ్బులు వేయలేదని విమర్శించారు. నిత్యావసర ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయిందని, ప్రజలను మోసం చేసిన పార్టీలు ఎక్కువ కాలం నిలువలేవని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కెసిఆర్ కు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, అదే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఉపాధి హామీ కూలీ రేట్లు రూ. 400 లకు పెంచుతామని, ధరలను నియంత్రిస్తామని తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గం రవీందర్, ప్రకాష్ రావు, జిల్లాల స్వామి, సాంబగౌడ్, పూదరి సాయి, తిరుపతి, మంగిలాల్, గట్టయ్య పాల్గొన్నారు.

## వేసి ఎంపి అభ్యర్థి సుగుణను గెలిపించండి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి** : పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని ఐఎన్‌టియుసి నాయకులు సంఘం ప్రకాష్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ సూచనలతో శుక్రవారం రిజర్వాయర్ కింద కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధిని చూసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సుగుణక్కను ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి సాంబ గౌడ్, జిల్లాల స్వామి, దుర్గం రవీందర్, అజ్మీర మాంగిలాల్, గోళం గట్టయ్య, దుర్గం తిరుపతి, రత్నం శంకర్, పూదరి సాయి, అడప కమల తదితరులు ఉన్నారు.

## గడప గడపకు బిఆర్‌ఎస్ ప్రచారం



**ప్రజాపక్షం/బోథ్** : పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. ఆ పార్టీ నాయకులు బోథ్ మండల అధ్యక్షుడు తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బి.శ్రీధర్ రెడ్డి తదితరులు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లేని లోటు కాంగ్రెస్ పాలనలో అతి తక్కువ సమయంలో ఎక్కువగా తెలిసిందని అన్నారు. కెసిఆర్ ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాలు ఆపేశారని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఎక్కడ కూడా అమలు కావడం లేదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బోథ్ పట్టణంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మల్లెపూల సుభాష్, సత్యనారాయణ, రమణా గౌడ్, ప్రవీన్, ఎలక రాజు పాల్గొన్నారు.

## ఇంటింటా ఎంపి అభ్యర్థి గోడం నగేశ్ ప్రచారం



**ప్రజాపక్షం/ఇచ్చోడ** : ఆదిలాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నేరడిగొండ మండలంలోని లింగట్ల, ఆరేపల్లి, బండగూడ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను పలకరిస్తూ గత పదేండ్ల ప్రధాని మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి పేర్కొన్నారు. మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తాపురే అశోక్, జిల్లా బాధ్యులు, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను ఆదరించండి



**ప్రజాపక్షం/ఇచ్చోడ** : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలందరు ఆదరించాలనీ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపే లక్ష్యంగా చేపట్టిన ప్రజా యాత్రలో భాగంగా శుక్రవారం గుడి హత్నూర్ మండలంలోని ముత్నూర్, శంబుగూడ, మన్నూర్ గ్రామా ల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన గడపగడపకు ప్రచారం నిర్వ హించారు. పదేళ్ల బీజేపీ పాలనలో మారుమూల గ్రామాలు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. మారుమూల గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్య మవుతుంతని, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోవ దౌలత్ మొకాశి, కరుణాకర్, అంకత్ రవి, చట్ల మహేందర్, నాగప్ప, ఖరాడ్ బ్రహ్మానంద్, కిసాన్ సెల్, ఎస్టీ, ఎస్సీ, బీసీ సెల్, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

## సేద తీరుస్తున్న వినోద్ దేవర సేవాదళం



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి** : మానవసేవయే మాధవసేవ అంటూ గత 4 సంవత్సరాల నుండి ఎన్నో రకాల సేవలు చేస్తూ గత నెలలో జిల్లా ఉన్నతాధికారుల నుండి సేవా పథకాన్ని అందుకున్న దేవర వినోద్ ఈ సంవత్సరం కూడా పేద ప్రజల దాహార్తిని తీర్చాలనే ఆలోచనతో ఐదు రోజుల నుండి ఇంద్రనగర్ బస్టాండ్ వద్ద అంబలిని పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవర వినోద్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం సహకరిస్తే జిల్లా అంతట తన సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు.

## రూ.5 లక్షలు పట్టివేత



**ప్రజాపక్షం/ఇల్లందకుంట** : కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీలలలో రూ.5 లక్షలు పట్టుకున్నారు. పోలీసులు తనిఖీలు చేస్తుండగా మీసాల రవి అనే వ్యక్తి వద్ద ఎటు వంటి ఆధారాలు లేకుండా రూ.5లక్షలు తీసుకెళ్తుండగా సీజ్ చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి వద్ద రూ.50 వేల కంటే ఎక్కువ ఉండరాదని, అంతకన్నా ఎక్కువ ఉంటే తప్పకుండా ఆధారాలు ఉండాలని, లేకుంటే వాటిని సీజ్ చేస్తామని ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల నియమాలు తప్పకుండా పాటించాలని కోరారు.

## ప్రమాదమని తెలిసినా.. అధికారుల పట్టింపేదీ?



**ప్రజాపక్షం/చొప్పదండి** : కరీంనగర్ రాయపట్నం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చొప్పదండి మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం కారు విద్యుత్ పోల్‌కు గుద్దడంతో పోలు విరిగింది. ప్రమాద స్థలం నుంచి ప్రమాదానికి గురైన కారు తీయకపోగా, విరిగిన స్థంభం సరఫరా వైర్లు నేలకు తాకుతున్న విద్యుత్ సిబ్బంది, సిబ్బంది, సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల సమీప గృహ నివాసులకు, మూగజీవాలకు ప్రమాదం పొంచిఉంది. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వినోద్ కుమార్ రోడ్‌షోను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/గంగాధర** : గంగాధర మండలం మధురానగర్‌లో కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ రోడ్ షోను శనివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో నాయకులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్, బిజెపిల మోసపూరిత హామీలు, చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలన్నారు.

## ఎలాంటి ఆధారాలు లేని నగదు సీజ్



**ప్రజాపక్షం/మెట్ పల్లి** : పట్టణంలో శుక్రవారం పాత బస్టాండ్ ప్రాంతలో ఎస్ఐ చిరంజీవి, వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి దర్గర ఎలాంటి ఆధారాలు లేని నగదు 1,50,000 లు సీజ్ చేసి ఎలక్షన్ సెల్ వాళ్ళకి అప్పగించారని ఎస్ఐ చిరంజీవి తెలిపారు

## అతుల్ కుమార్ అంజాన్ మృతి సిపిఐకి తీరని లోటు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించిన నీతి, నిజాయితీ గల ఉత్తమ కమ్యూనిస్టు నేత అతుల్ కుమార్ అంజన్ అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐకి తీరని లోటు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతికి సంతాపంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి కరీంనగర్, సిద్దిపేట సిపిఐ జిల్లా కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్‌తో కలిసి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత కుటుంబంలో జన్మించి విధ్యార్థి దశ నుంచే చురుకైన వ్యక్తిగా ఉండేవాడని, లక్నో యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగి ఎన్నో పోరాటాలు చేశాడన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శిగా, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారని, నిరంతరం ప్రజలకోసం, రైతుల కోసం పరితపించేవాడన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువస్తే వాటిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న రైతుల సంఘాలను, రైతులను ఏకతాటిపైకి తీసుకువచ్చి జేఏసి ఏర్పాటు చేసి ఢిల్లీలో రైతుల పక్షాన వీరోచితంగా పోరాటాలు నడిపి మోదీ ప్రభుత్వాన్ని గడగడలాడించిన గొప్ప రైతు ఉద్యమ నాయకుడు అతుల్ కుమార్ అంజన్ అని కొనియాడారు. ఆయన మరణ సిపిఐకి తీరని లోటన్నారు. ఆయన మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, పైడిపల్లి రాజు, నాయకులు న్యాలపట్ల రాజు, బోనగిరి మహేందర్, నల్లగొండ శ్రీనివాస్, చెంచల మురళి, హేమంత్ కుమార్ తదితరులున్నారు.

## విమర్శించే ముందు అరవింద్ ఆత్మ విమర్శ చేసుకో



**ప్రజాపక్షం/మల్లాపూర్** : కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తన 47 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో అలుపెరుగని పోరాటంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆయనను విమర్శించే ముందు నిజామాబాద్‌కు ధర్మపురి అరవింద్ ఏం చేశారో ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపి అరవింద్‌కు జీవన్ రెడ్డిని విమర్శించే స్థాయికి ఎదగలేదని, మిడి మిడి జ్ఞానంలో మాట్లాడే అరవింద్ తన ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు కనిపించడం లేదని విమర్శించారు. జీవన్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే జిల్లాలో వ్యవసాయ కళాశాల, రేగుంట, కొత్తపేట, వాగులపై వంతెనలు, గోదావరిపై భారీ బ్రిడ్జిని, మామిడి మార్కెట్‌లతో పాటు మారుమూల ప్రాంతాలకు రహదారులను నిర్మించారని, షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ధ్యేయంగా కంకణం కట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి 43కోట్ల రూపాయల రైతుల పాత బకాయిలను విడుదల చేయించిన ఘనత జీవన్ రెడ్డిదని గుర్తు చేశారు. బాండ్ పేపర్లు రాసిస్తూ కాలం గడపడమే తప్పప్రజా సంక్షేమంపై అరవింద్‌కు చిత్త శుద్ధి లేదని అన్నారు. మరోసారి జీవన్ రెడ్డిని విమర్శిస్తే అరవింద్ గుండుపై గాడిద గుడ్డుతోనే సమాధానం చెప్తామని, విమర్శించే ముందు పూర్తిగా ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఆనంద్ గౌడ్, రాకేష్, లక్ష్మ ణ్, రఘు, అశోక్ రెడ్డి, రాజేశం, నర్సయ్య, రమేష్, రాఘవులు, రాజం తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు




### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : పకడ్బందీగా ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా పర్యవేక్షణలో జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని కరీంనగర్ , హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలలోని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, వివి ప్యాట్స్ అలాట్ చేశామని పేర్కొన్నారు. మొత్తం 5496 బ్యాలెట్ యూనిట్స్, 2740 కంట్రోల్ యూనిట్స్, 3069 వివి ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అదనంగా ఈవీఎంలను అందుబాటులో ఉంచనున్నామని పేర్కొన్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఒక మెడికల్ టీం ఏర్పాటుతో పాటు టెంట్లు, గ్రీన్ కార్పెట్లు, తాగునీరు, ఇతర ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, ఆయా పార్టీల నాయకులు మడుపు మోహన్, కొమురయ్య, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, పలువురు అధికారులు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెబ్బన డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశం




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ తుది సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం ప్రిన్సిపాల్ జాకీర్ ఉస్మాని మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉండాలని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమై భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. మంచి పదవులను చేపట్టి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని, సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గణేష్, రమేష్, బండు, మానస, మౌనిక, నవల పాల్గొన్నారు.

## బండి సమక్షంలో బిజెపిలో చేరిన పలువురు



**ప్రజాపక్షం/గంగాధర** : కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సమక్షంలో గంగాధర మండలంలోని కాచిరెడ్డిపల్లి, గట్టుభూత్కూర్, ఘర్శకుర్తి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు, యువకులు కలిసి దాదాపు 300 మంది శుక్రవారం బిజెపిలో చేరారు. వారికి కండువాలు కప్పి బండి సంజయ్ ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గట్టుభూత్కూర్, కాచిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచులు శ్రీకాంత్ గౌడ్, బచ్చు లచ్చయ్య, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బచ్చు రమణ, కోల శ్రీనివాస్, చల్లూరి శివ, ఎం.మధు, నాగం భూమయ్య, పెద్ది అనిల్, పుల్ల పద్మ, పుల్ల జమున, గుంటి రమేష్, పవన్ రెడ్డి, సరిపెల్లి నర్సయ్య, వివిధ పార్టీలకు చెందిన దాదాపు 300 మంది నాయకులు బిజెపిలో చేరారు.

## బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం రూ.17,75.572

**ప్రజాపక్షం/ఇల్లందకుంట** : ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గత నెల 15 నుంచి 27 వరకు జరిగిన శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల సంధర్భంగా స్వామి వారికి కానుకల రూపంలో సమర్పించిన హుండీలను శుక్రవారం లెక్కించారు. రూ. 17.75.572 ఆదాయం వచ్చినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మిశ్రమ వెండి 450 గ్రాములు, మిశ్రమ బంగారం 13 గ్రాములు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వహణాధాకారి కందుల సుధాకర్, ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ, వేములవాడ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యుడు శ్రీరామ సేవా సమితి సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది జి.రాజయ్య, కె. మోహన్, వి.మల్లారెడ్డి, ఎస్.ప్రవీణ్, ఎం.రమేష్ తదితరులున్నారు.

## అందరిచూపు మోదీవైపే..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** : ఎల్లారెడ్డిపేట మండలంలో బీజేపి పార్టీ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుంది. శుక్రవారం అక్కపల్లి గ్రామంలో పొన్నాల తిరుపతిరెడ్డి అద్వర్యంలో ఓటర్లను కమలం పువ్వుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండిసంజయ్‌ను మెజారిటితో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బుగ్గారెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, మానుకకుమార్, అరవింద్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నరేష్, కిరణ్‌నాయక్, శ్రీశైలం, సంజీవరెడ్డి పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌తోనె న్యాయం

**ప్రజాపక్షం/కడెం :** ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కని గెలిపించాలని మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి,అన్నారు.శుక్రవారం నవాబ్ పేట్,కల్లెడ గ్రామంలో కాంగ్రెస్ స్థానిక నాయకులతో కలిసి ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకి ఓటు వేసి సుగుణక్కని గెలిపించాలని కాంగ్రెస్ పథకాలని వివరించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ వస్తేనే అందరికి న్యాయం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ,మండల నాయకులు పడిగెల భూషన్,తాళ్లపెల్లి రమేష్,గంటాల లచ్చన్న,మేడి లచ్చన్న,శేఖర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** నిర్మల్ జిల్లాకి వచ్చిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి సీతక్కని కలిసి నిర్మల్ జిల్లా పట్టణ కేంద్రంలోని దివ్యనగర్ అయ్యప్ప గుడి ముందరి భాగంలో గల 534 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆ ప్రభుత్వ స్థలంలో జిల్లాలోని నిరుద్యోగుల అందరికీ ఉపయోగపడే విధంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రిం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్,మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంతం గణేష్,డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొంతం మురళీధర్, ఉపాధ్యక్షుడు భూమేష్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్, రవి, ఎల్మల రంజిత్, బోర శ్రీధర్ పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండల టాపర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో చిగురుమామిడి మండల వ్యాప్తంగా 10 జిపిఏ సాధించిన ఏకైక విధ్యార్థిని దాసరి సిరి వైష్ణవ్యను చిగురుమామిడి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మధ్యతరగతి పద్మశాలి కుటుంబంలో జన్మించి మండలానికి, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన సిరి వైష్ణవ్యను నాయకులు అభినందనలు తెలియజేశారు. ఆమెను ప్రోత్సహించిన దాసరి ప్రవీణ్ కుమార్ నేత రమాదేవిలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచికట్ల కనకయ్య, నాయకులు మోర పద్మనాభం, డిష్ భాస్కర్, బొల్లబత్తిని రవీందర్, బైరి శ్రీనివాస్, చిమ్మన నాగరాజు, ఎన్నం వెంకటేషం, బల్లు శేఖర్, రవీందర్ తదితరులున్నారు.

## విద్యార్థులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని మారుమూల గ్రామమైన భోరిగం, జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివిన పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బోర్గం పాఠశాలలో మండల టాపరుగా నిలిచిన దనంజయ్‌కు 10 జీపీఏ, దినేష్ 9.8, స్నేహ 9.8 జీపీఏతో ద్వితీయ స్థానంలో ఉన్న విద్యార్థులకు చంద్రకాంత్ యాదవ్, ఉపసర్పంచ్ భోజన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బోజరం, మాధవరావు, విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలిపారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దెంచండి..




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పాసిసుస్ట్ రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దేదించాలని దేశ సంపదను అదానీ,అంబానీ కార్పొరేట్,పెట్టుబడు దారులకు అప్పగించి.భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసిందని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నైనల గోవర్ధన్ అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని,సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలి అధికారం కొరకు..విద్వేషాలు రెచ్చగొడుతూ,సమాజాన్ని విచ్చిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.నిర్మల్ కేంద్రంలో నిర్వహించిన బస్సు యాత్రలో ఐఎఎస్ అధికారి అకూసురి మురళీ మాట్లాడురు.మోడీని గద్దె దించుదామని కమలం గుర్తుకు ఈ సారి ఓటు వేయవద్దని ఓటర్ల చైతన్య బస్సు యాత్రలో ఆకునూరి మురళి పిలుపు నిచ్చారు.గత పదేళ్ళుగా అభివృద్ధిని విస్మరించి ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీని ఈ ఎన్నికలలో గద్దెదించాలని పిలుపు నిచ్చారు.జాగో తెలంగాణా,టీడీఎస్ఎఫ్ అధ్వర్యంలో సాగుతున్న ఓటర్ల చైతన్య బస్సు యాత్ర చేపడుతున్నారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామని,రిజర్వేషన్‌లను ఎత్తివేస్తామని పదే పదే ప్రకటిస్తున్న మోడీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో 12 లక్షల కోట్లను వసూలు చేసి రాష్ట్రానికి నిధులు ఖర్చు చేయలేదన్నారు.కార్పొరేట్ల అప్పులను రద్దు చెయ్యడం ద్వారా 16 లక్షల కోట్లను అదాని,అంబానీ లాంటి కంపెనీలకు దొచిపెట్టరన్నారు.రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెస్తున్న మోడీని ఒడించాలన్నారు.ప్రజాస్వామాయన్ని కి ప్రమాదకరంగా మారి దేవుళ్ళ పేరుతో ఓట్లను అడగటం సిగ్గుచేటన్నారు.సంవత్సారానికి రెండు కొట్ల ఉద్యోగాలను ఇస్తానని,నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతానన్న మోడీ హామీని మరిచరన్నారు.బీసీల జనణన చెపట్టడం లేదన్నారు.ఈ బస్సు యాత్రలో ప్రొఫెసర్‌లు కె.లక్ష్మి నారయణ,ప్రొ పద్మజాషా, వీ ప్రభాకర్(సీపీఐ ఎంఎల్.ప్రజాపంథా మాస్ లైన్ రాష్ట్ర నాయకులు) ఆకుల పాపన్న, (సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు) డీబీఎఫ్ శంకర్, నైనాల గోవర్ధన్, రాయదాస్, పులి కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## సిఇఐఆర్ టెక్నాలజీతో ఫోన్‌లు స్వాధీనం



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** కాగజ్ నగర్, ఈస్‌గాం కు చెందిన ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా కనుక్కొని ఈస్‌గాం పోలీసులు తిరిగి బాధితులకు శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామన్ కుమార్ మాట్లాడుతూ తుషార్ చక్రవర్తి, అన్వర్ ఖాన్ మొబైల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా సిఈ ఐఆర్ వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి , బ్లాక్ చేయటం జరిగింది. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్ సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని పోగొట్టుకున్న వ్యక్తులకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా వెంటనే సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చన్నారు. దీని ద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## పదవీ విరమణ పొందిన ఆర్మీజవాన్లకు టీఎన్జీవోల సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** భారత దేశ రక్షణ కొరకు ప్రాణాలను పణంగా పెట్టిన కరీంనగర్ జిల్లాకు చెందిన ఆర్మీ జవాన్లు పదవీ విరమణ పొంది స్వగ్రామానికి వచ్చిన సంధర్భంగా శుక్రవారం టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని.. జవాను లేనిదే దేశ భద్రత లేదన్నారు. ఎముకలు కొరికే చలిలో ఎండనక, వాననక కంటిమీద కునుకు లేకుండా దేశ రక్షణలో భాగస్వాములైన జవాన్ల కృషి వెలకట్టలేనిదన్నారు. ఎన్నో ఏళ్లుగా దేశానికి సేవలు చేసి పదవీ విరమణ పొందిన మారెళ్ల శ్రీధర్, సంఘ కిషోర్‌తోపాటు వారితో వచ్చి గంతో పదవీ విరమణ పొందిన సైనికులు సుధాకర్ ,మల్లేశం, సాగర్‌లను ఘనం సత్కరించారు. వారి స్వగ్రామాల్లో యువతను సైన్యం వైపు వెళ్లే విధంగా తర్ఫీదును ,క్రమశిక్షణను ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, మహిళా జేఏసి చైర్మన్ ఇరుమల్ల శారద, శైలజ, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, రమేష్, నగేష్, పోలు కిషన్, ప్రసాద్ రెడ్డి, అజ్గర్, కామ సతీష్, ప్రభాకర్ రెడ్డి, సేవియా నాయక్, రాజేశ్వర్‌రావు, రవి, నారాయణ, నర్సయ్య, తదితరులున్నారు.

## అదనపు ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమీషన్ 1000 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో రిజర్వులో ఉన్న 1200 బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 2200 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎం యంత్రాలను కేటాయించడం జరుగు తుందని, మొదటి దశ పూర్తి చేసిన తర్వాత సదరు వివరాలను ఈ.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేసి సాయంత్రం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని అన్నారు. అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ లో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 754 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్లు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 770 బ్యాలెట్ యూనిట్లు, 60 కంట్రోల్ యూనిట్ లు, 20 వివి ప్యాట్లు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు 676 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్ యంత్రాలను కేటాయించడం జరిగిందని అన్నారు.

## రాణిరుద్రమపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/చొప్పదండి :** రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై వ్యక్తిగత పరువుకు భంగం వాటిల్లేలా చేసిన ఆరోపణలు ఖండిస్తూ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవిపై చొప్పదండి పట్టన కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణ చేసిన దానిపై ఆధారాలుంటే రాణి రుద్రమదేవి నిరూపించాలని, లేని పక్షంలో బేషరతుగా మంత్రికి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ పెరమాండ్ల గంగయ్య గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కడారి శంకర్, మండల ఉపాధ్యక్షులు సునీల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, మాజీ ఉపసర్పంచ్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు నిజానపురం చందు, కనుమల్ల రాజశేఖర్, చిల్ల శంకర్, యమ తిరుపతి, ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని అర్లీ గొడిసెర సాద్ గం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణక్క తరుపున గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేశారు.జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని అశీర్వదించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటిలను ఓటరకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో కి వస్తే అమలయ్యే 5 గ్యారంటీల అమలు హామీ కార్డును ఓటర్ల కు అందించారు.కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమమే కోరుకుంటుందని తెలియజేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,ముధోల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నరసయ్య ఎంపీటీసీలు విజయసాయరెడ్డి,సుదర్శన్ రెడ్డి,ఎల్లన్న,సరసయ్య,రాజు,గంగాధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా వికాస సంకల్ప సభ సన్నాహక సమావేశ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిలాబాద్ ఎంఎల్ఏ పాయల్ శంకర్, పార్లమెంట్ ఇంచార్జి అల్జాపూర్ శ్రీనివాస్, సిర్పూర్ నియోజకవర్గ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్‌పిఎం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా బహిరంగ సభ ఉంటుందని, ఈ కార్యక్రమానికి కొమరం భీం జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, పార్లమెంటు నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలం నుండి కాంగ్రెస్ నాయకులు సిరిసిల్లా నిర్వహించ తలపెట్టిన జనగర్జన సభకు భారీగా ఎల్లారెడ్డిపేట నుండి తరలివెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి సాయంత్రం ఐదుగంటలకు హాజరు అవుతారని అన్నారు. అనంతరం మాట్లాడతారని మండల నాయకులు దొమ్మాట నర్సయ్య, సద్దిలక్ష్మారెడ్డి, వంగ గిరిధరరెడ్డి, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, అంజాగౌడ్, బింగి మల్లేషం, మిర్యాల్‌కార్ శ్రీనివాస్, చందు పాల్గొన్నారు.

## కళాకారుడికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ సాయి మారుతి కళామండలి గోస్కుల కొమురయ్య కళాబృందం సభ్యుడైన మండల రమేష్ ని మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు , మాజీ జెడ్పిటిసిలు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ నాయకులు వాజిద్ పాషా, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ మార్కుల గ్రామానికి చెందిన రమేష్ అనే కళాకారుడు గోదావరిఖని స్నేహ ఆర్ట్స్ అకాడమీ ద్వారా సౌత్ గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ డాన్స్‌డే సందర్భంగా మేము కళాకారులం అనే పాట పాడి ఐకాన్ అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమని అన్నారు.

## ఎక్సైజ్ ఎస్ఐ మృతి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ ఎస్ఐ కాళీప్రసాద్ మృతి చెందారు.శుక్రవారం ఆయన గుండెపోటుతో మరణించడంతో ఎక్సైజ్ పోలీసులు దిగ్బ్రాంతి చెందారు,సీఐ శ్రీనివాస్ ఆయన మృతిపట్ల సంతాపం తెలియచేశారు.గత కొంత కాలంగా ఆయన మద్యం సేవించి అనారోగ్యంతో ఉంటున్నారని విచారించారు.మృతుని భార్య ఇటివలే మరణించింది.దీంతో ఆయన ఎల్లారెడ్డిపేటలో విధులు విధులు నిర్వర్తిస్తున్నారు.రాత్రి అద్దె ఇంట్లో ఉంటున్న క్రమంలో ఉదయం నిద్రలోనే మృతి చెందినట్లుగా స్థానికులు విచారం వ్యక్తపరిచారు.ఆయన ఖమ్మం జిల్లా వాస్తవ్యులుగా ఉంటున్నారని కుమారుడు,కుమార్తె మరణ వార్త విన్న వెంటనే బయలు దేరారు.ఎవరికి హాని తలపెట్టేవాడు కాదని ఎల్లారెడ్డిపేటలో మంచి వ్యక్తిగా కాళీప్రసాద్ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆప్తులను సంపాదించిన వ్యక్తి ప్రసాద్ మరణం వార్త జీర్ణించుకోలేక పోతున్నారు.

## గడ్డం వంశీని గెలిపించండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ నీ ప్రజలందరూ ఆశీర్వదించి .. ఓట్లు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు, ఈనెల 13న జరుగు ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓట్లు వేసి వంశీని గెలిపించాలంటు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు కృష్ణ , అమ్మిరిశెట్టి రాజలింగం, తిరుపతి, టికే ,ప్రభాకర్, మేంగానీ శ్రీనివాస్, పల్ల సురేష్,గాదాసు రవి, రాజయ్య , కృష్ణ , శేఖర్, సందీప్, శివ కృష్ణ , అర్జున్, రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, పోచాలు, సంజీవ్, శంకర్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సమ్మర్ క్యాంపును విద్యార్థులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని, ప్రతి రోజు క్యాంపుకు హాజరై కొత్త విషయాలను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ వివరాలు వాలంటీర్లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి పిల్లల ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. మనం ఏర్పాటు చేసుకున్న ఆశయాన్ని పట్టుదలతో సాధించాలని కలెక్టర్ తెలిపారు విద్యార్థులు ప్రతిరోజు వారి ఆశయాన్ని డైరీలో రాసుకోవాలని , మన ఆశయ సాధన కోసం ముందుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకొంటూ ఇంటి దగ్గర గంటసేపు చదువు కోవాలని, ప్రతిరోజు చదువుతో పాటు ఒక గంట సమయం తప్పనిసరిగా మనకు నచ్చిన క్రీడలకు కేటాయించాలని సమ్మర్ క్యాంప్ పిల్లలకు కలెక్టర్ సూచించారు.చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారత దేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 శాటిలైట్ ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా , వైద్యులుగా, ఐఏఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కార్మికుల సమస్యల పరిష్కారమే ఏఐటియుసి ధ్యేయం




**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** కార్మికుల సమస్యల పరిష్కారమే ఏఐటియుసి ప్రధాన ధ్యేయమని, ఆ దిశగా యూనియన్ కార్యాచరణ కొనసాగుతుందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు కె. వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదాలు అన్నారు. శుక్రవారం నాయకులు ఏరియాలోని ఆర్‌కె న్యూటెక్ గనిని సందర్శించి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్‌కె న్యూటెక్ గనిలో లైన్ మెన్ కార్మికుల కొరత, రూఫ్ బోల్ట్ ల సమస్యలతో పాటు కోల్ కట్టర్ కార్మికులకు యాజమాన్యం పని ఒత్తిడి పెంచుతుందని ఆరోపించారు. కాలం చెల్లిన ఎస్‌డిఎల్ యంత్రాలను వాడడం ద్వారా ఆపరేటర్లకు పని భారం పెరుగుతోందని, స్పేర్ పార్ట్స్ ల కొరత ఏర్పడుతుందన్నారు. నాణ్యమైన పనిముట్లను అందించడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నాయకులు గని మేనేజర్ తో చర్చించగా వెంటనే వారు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికమవుతున్న కారణంగా ఓపెన్ కాస్ట్, సిహెచ్‌పి లో పనిచేసే కార్మికుల పని వేళల్లో మార్పు చేయాలని పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని, పనివేళల మార్పుకు శనివారం రోజున నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలతో పాటుగా సోమవారం రోజున అర్ధనగ్న ప్రదర్శన కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ. సంపత్, ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మ ణ్, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు చంద్రమౌళి, వెంకటేశం, అక్రమ్ పాషా, సకినాల నర్సయ్య, సంపత్ రావు, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ నిస్పృహలకు లోను కావద్దు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పదవ తరగతిలో ఫెయిల్ అయ్యామని నిరాశ నిస్పృహలకు లోను కావొద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. 30 రోజులు ఎలా కష్టపడి చదవాలో చెప్పి తప్పకుండా పాసవుతారని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. శుక్రవారం కరీంనగర్ జడ్పి క్వార్టర్‌లోని పంచాయతీ రాజ్ రిసోర్స్ సెంటర్‌లో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఒకటి, రెండు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యామని బాధపడొద్దని, విద్యార్థులు రాత్రి పగలు 30 రోజులు కష్టపడితే తప్పకుండా విజయం సాధిస్తారని పేర్కొన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు పాసయితే నేను పాస్ అయినట్లే నని భావిస్తానని పేర్కొన్నారు. ఎవరిని తక్కువ అంచనా వేయవద్దని సూచించారు. జిల్లాలో ఫెయిల్ అయిన 421 మంది విద్యార్థులందరూ తప్పకుండా పాస్ అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. తాను కూడా చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదివి ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో తాను ఒక సబ్జెక్టులో ఫెయిల్ అవుతాననే భయం ఉండేదని, బాగా జ్వరం ఉన్నా జవాబులు అన్నీ రాశానని, మంచి మార్కులతో పాసయ్యానని గుర్తు చేశారు. సరస్వతి కటాక్షం విద్యార్థులకు ఎల్లప్పుడూ ఉంటుందని, ఎలాంటి భయాందోళన చెందకుండా చదవడం, రాయడంపై దృష్టి సారించాలని సూచించారు. పిల్లలను పక్కవారితో పోల్చి చూడవద్దని, చులకనగా మాత్రం చూడవద్దని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలపై ఒత్తిడి తేవొద్దని, వారిపై నమ్మకం పెట్టుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. మూడు నాలుగేళ్ల నుంచి ఫెయిల్ అయిన విద్యార్థులు ఎక్కువ మంది పాస్ అవడం ఆనందాన్నిచ్చిందని చెప్పారు. 95 మందిలో 72 మంది పాస్ కావడం సంతోషకరమని తెలిపారు. ఇందులో లావణ్య అనే విద్యార్థిని ఆరు సబ్జెక్టులకు ఆరు సబ్జెక్టులు పాస్ కావడం గ్రేట్ అని కితాబిచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహ స్వామి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు మధుసూధనచారి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, డిసిఈబి సెక్రటరీ స్వదేశ్ కుమార్, హెచ్‌ఎంలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులున్నారు.

## ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా....



**ప్రజాపక్షం/మంథని :** పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి ఎంపీగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి గడ్డం మారుతి అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి నుంచి తాను ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు రాజనర్సు, జిల్లా కోషాధికారి గడ్డం శేషాద్రి, నాయకులు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఘనంగా పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు శుక్రవారం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో పత్రికలకు ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సంధర్భంగా పాత్రికేయులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు పీవీరావు, బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, నల్లూరి లింగయ్య, కాపర్తి వెంకటేష్, పోలు మధుకర్, చిలుక సురేష్, చింతం కిరణ్, సూత్రం శ్రీధర్, ఊట్ల.తిరుపతి రెడ్డి, జికె రాజు, జ్యోతుల ప్రవీణ్, దొంతుల మణికంఠ, రవీందర్, అభిలాష్ పాల్గోన్నారు.

# ఉపాధి హామీ కూలీలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** జెండర్ స్పెషలిస్ట్ స్వప్న...మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాది హామి కూలీలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, మహిళల హక్కులు, చట్టాలపై మహిళ సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు.మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, తల్లిదండ్రులు వారి పిల్లలను పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం, ప్రథమ ద్వితీయ ర్యాంకుల వారిగా ఒత్తిడికి గురి చేయవద్దని, తమ పిల్లలకు వచ్చిన మార్కులను ఇతర పిల్లలకు వచ్చిన మార్కులతో పోల్చవద్దని తద్వారా వారు మానసికంగా శారీరకంగా ఒత్తిడికి గురి అవుతారని, పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉత్తీర్ణత శాతం పెంపొందించుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.బేటీ బచావో బేటీ పడవో కార్యక్రమంలో భాగంగా మహిళలు తమ హక్కులు, చట్టాలు, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల, వయో వృద్ధులు, వికలాంగుల సంరక్షణ గురించి వివరించారు. మహిళలకు లబ్ధి చేకూరే లేబర్ కార్డు ప్రధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర, రాష్ట్ర పథకాలు, ప్రమాద బీమాల గురించి వివరించారు.అనంతరం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియపరుస్తూ, ఉపాధి హామీ కూలీలచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.

# సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ కళాశాలలో మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించేందుకు పిఓ, ఏపీఓ లు, ఓపిఓలతో పోలింగ్ బృందం ఏర్పాటు చేసామని, పోలింగ్ బృందం, సంబంధిత సెక్టార్ అధికారులతో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకోవాలని, సెక్టార్ అధికారులు పోలింగ్ బృందాలతో సమన్వయంతో పనిచేసి సజావుగా పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు. మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు. గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు పాటించాల్సిన విధులపై రూపోందించిన వీడియోలు అందిస్తామని, వాటీని పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత వీడియో రికార్డింగ్ తో మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా సిఆర్సి చేయాలని కలెక్టర్ సూచించారు.

# కౌంటింగ్ రోజు మూడు అంచెల భద్రత

**ప్రజాపక్షం/రామగిరి :** లోక్ సభ ఎన్నికలు 2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మే 13న జరుగనున్న పోలింగ్ కార్యక్రమం తరువాత కొరకు స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచే ఈ.వి.ఎం.ల రక్షణ మరియు ఎన్నికల తరువాత కౌంటింగ్ రోజు కేంద్రం వద్ద పటిష్టమైన మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి) పేర్కొన్నారు. రామగిరి మండలం లోని JNTU ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా, కౌంటింగ్ రూమ్స్ ఏర్పాట్లను రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీనివాస్, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ,జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, గోదావరిఖని ఏ.సి.పి. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు లతో కలిసిశుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూఎన్నికల తరువాత కౌంటింగ్ ల సెంటర్ వద్ద భద్ర పరిచే ఈ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూమ్ ల భద్రత మరియు కౌంటింగ్ రోజు ల భద్రతలో భాగంగా నియోజకవర్గాల వారిగా బారికేడ్స్ ఏర్పాట్లు , సి.సి. కెమెరాలు ఏర్పాటు, అభ్యర్థులు, ఏజెంట్స్ ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు మరియు బందోబస్తు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని సిపి తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాళ్ల కౌంటర్లు విద్యుత్తు, ఇంటర్నెట్, త్రాగునీరు, ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు కౌంటింగ్ రోజున ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరుగకుండా మూడు అంచెల భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ హనుమ నాయక్, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, తాసిల్దార్ రామచంద్రరావు, నాయబ్ తహసీల్దార్ రాకేష్ ,ఆర్ఐ రాజబాబు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల గెలుపుకు పని చేస్తం

**ప్రజాపక్షం/మంథని :** రాష్ట్రంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, రాష్ట్రంలోని 17స్థానాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసమే పని చేస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్, జాతీయ నాయకుడు కొండ్ర శంకర్ మాదిగ,నాయకులు కొత్తపల్లి దుర్గా ప్రసాద్, వేల్పుల మల్లేష్లు తెలిపారు. శుక్రవారం మంథని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకే తమ మద్దతు అని తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వివరించారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రితో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధులు సమావేశమైన సందర్భంలో ఎంపీ ఎన్నికల తర్వాత మాదిగ సామాజికవర్గానికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని వివరించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, అనేక విషయాల్లో మోసం చేసిందని తెలిపారు. అలాగే బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ బిల్లుప్రవేశ పెడుతామని హామీ ఇచ్చి ఎస్సీ ఉపకులాలను మోసం చేసిందని, అలాంటి పార్టీలకు దళితులు ఓటుతో బుద్ది చెప్పాలన్నారు. మాదిగల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను మాదిగలంతా ఏకమై గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కన్నూరి బాపు, కొయ్యల మొండి,కొయ్యల బాబు, అద్దూరి లింగయ్య, పల్లె రాజయ్య, లింగయ్య, శంకర్, మల్లేష్ల పాల్గొన్నారు.

# ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి పార్లమెంట్కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీమెజార్టీతో గెలిపించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకుడు, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శీను బాబు మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణని భారీ మెజార్టీతో గెలిపిస్తే పార్లమెంట్ పరిధిలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాడని, ఉద్యోగ సమస్యను నివారించేందుకు కృషి చేస్తాడని అన్నారు. విద్యావంతుడైన వంశీ గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలుస్తుందన్నారు.గత పదేళ్ల పాలనలో రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు చేసిందేమీ లేదని, బిఆర్ఎస్ ఓటేస్తే ఓటును చెత్త బుట్టలో వేసినట్లేనని, బిజెపిని మళ్లీ నమ్మితే ప్రజలు, కార్మిక వర్గం మళ్లీ ఇబ్బందులు పడాల్సిందేనని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుతాలు చేసి చూపిందని, కేంద్రంలో కూడా అధికారంలోకి తీసుకువస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అబద్దాల కోరు పార్టీలని, టికెట్ ఇస్తామని పార్టీ కోసం కష్టపడ్డ వారిని హామీలిచ్చి మోసం చేశాయని అన్నారు. కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ కమిటీల్లో వారికి స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏడవెన సంపత్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ , కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ అనంద్, ఎంపీటీసీ తదితరులున్నారు.

# జర్నలిస్టుల శక్తి ప్రదర్శనతోనే సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం/పెద్దపల్లి బ్యూరో :** కనీస ఉద్యోగ భద్రతలేక దీనావస్థ జీవనాన్ని గడుపుతున్న జర్నలిస్టులకు అండగా ఉంటామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ భరోసా ఇచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఉమ్మడి కరినగర్ జిల్లా స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బెజ్జంకి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంజయ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సేవలు వినియోగించుకోవడంలో పోటీ పడుతున్నాయని, కానీ వారి సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో మాత్రం రిక్తహస్తాన్ని చూపిస్తున్నాయని ఆరోపించారు. రోజువారి కూలికి ఉన్న ఉద్యోగ భద్రత జర్నలిజాన్ని నమ్ముకున్న వారికి లేకపోవడం శోచనీయమన్నారు. దక్షిణ ఆసియా దేశాల్లో జర్నలిస్టులకు తగిన గౌరవం ఉంటుందని, ప్రభుత్వ పథకాల రూపకల్పనలో జర్నలిస్టుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్య ఇస్తాయని పేర్కొన్నారు. కానీ, ఇక్కడి పరిస్థితులు వేరేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హరియాణ, ఝూర్ఖాండ్ రాష్ట్రాల్లో జర్నలిస్టులకు రూ.15 వేల నెలసరి పెన్షన్ విధానం అమలు అవుతోందని, అస్సాం రాష్ట్రంలో సైతం అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తున్నరని తెలిపారు. కరోనా సమయంలో వివిధ రంగాల్లో ప్రజలకు సేవ చేసిన ఉద్యోగులకు, సామాజిక కార్యకర్తలను గుర్తించి పురస్కారాలకు ఎంపిక చేసిన ప్రభుత్వాలు జర్నలిస్టులకు కనీస మర్యాద ఇవ్వలేదని ఆగ్రహించారు. క్షేత్ర స్థాయిలో జర్నలిస్టుల సమస్యలు తెలుసుకోవడం కొరకే జిల్లాస్థాయి సమావేశాలకు జాతీయ అధ్యక్షుడి హోదాలో రావడం జరిగిందని అన్నారు. సంఘాలు, సిద్ధాంతాలను పక్కన పెట్టి జర్నలిస్టులు శక్తి ప్రదర్శన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే అభివృద్ధి పథకాలు జర్నలిస్టులకు చేరుతాయని అభిప్రాయపడ్డారు. ఉచిత బస్సు, రైలు ప్రయాణం, పెన్షన్లు, ఉద్యోగ భద్రత, ప్రావిడెంట్ ఫండ్, నివాస స్థలాలు, రెండు పడకల గదుల కేటాయింపు కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమగ్రమైన మెమోరాండాన్ని సమర్పించనున్నట్లు సంజయ్ ఉపాధ్యాయ స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్, రావికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల గురించి మాట్లాడే వారే కరువయ్యారని, వారి మనోవ్యధను వినడం కోసం జిల్లాల వారిగా సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వ టోల్ టాక్స్ మినహాయింపు నిచ్చినప్పటికీ కొంతమంది ఫీజు వసూలు చేయడాన్ని ఆక్షేపించారు. డిజిటల్ జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులకు ఆర్థిక స్వావలంబన కల్పన విషయంలో ప్రత్యేక జీవోలను రూపొందించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియాను మండల స్థాయిలో బలోపేతం చేసి జర్నలిస్టుల ఏకం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తదుపరి జర్నలిజంలో రాణిస్తున్న పలువురు జర్నలిస్టులను సన్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాట ఇస్తే నిలబెట్టుకోవడం మా నైజం



**ప్రజాపక్షం/మంథని :** ప్రజలకు మాట ఇస్తే నిలబెట్టుకోవడం మా నైజమని మంత్రి శ్రీధర్బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్పేటలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ సతీమణి గడ్డం సరోజన వివేక్తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు తమ కుటుంబం అండగా ఉంటుందన్నారు. తాము మాట ఇస్తే తప్పకుండా తీరుస్తామని, ఇందులో భాగంగా మంత్రి శ్రీధర్బాబు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరీ చేయిస్తూ ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అందరూ ఆశీర్వదించాలని, మంత్రి శ్రీధర్బాబు ఆశీస్సులతో వంశీకృష్ణ ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు, మాజీ కేంద్ర మంత్రి కాకా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈనాడు మంత్రి శ్రీధర్బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని, ఈక్రమంలో వంశీకృష్ణ సైతం వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవలు అందిస్తారని, ప్రతి ఒక్కరు వంశీకృష్ణను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్రెడ్డితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడోసారి మోదీని ప్రధాని చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** శుక్రవారం రోజున పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల ప్రచార వాహనాలను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ మూడోసారి నరేంద్ర మోదీ ని ప్రధాని చేయాలని సిద్ధంగా ఉన్నారని ఈ ఎన్నికల్లో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ గోమాసె శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో పెద్దపెల్లి ప్రజలు గెలిపిస్తారని, అలాగే కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు లాంటి సమాధానాన్ని ఇస్తారని ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ప్రభారీ నరేందర్ రెడ్డి ,పార్లమెంట్ సహ ప్రభారీ కడగంచి రమేష్ , పార్లమెంట్ కోఆర్డినేటర్ సుహాసిని రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్,కో కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి అసెంబ్లీ ప్రభారి ఆర్యూరి పోషాలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు , అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ,బిజెపి సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, మరియు పోల్సాన్ని సంపత్ రావు వొల్లె తిరుపతి, ఈర్ల శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కందుల రాజేందర్, మహేష్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములకు అదనపు ఇవీఎం యంత్రాలు తరలింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అదనపు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవిఎం గోదాం నుండి అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా స్ట్రాంగ్ రూమ్ లకు ఈ.వి.ఎం. తరలింపు కార్యక్రమాన్ని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న నేపథ్యంలో 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, పోలింగ్ నిర్వహణకు గతంలో కేటాయించిన ఈవిఎం యంత్రాలకు అదనంగా మరో 2200 బ్యాలెట్ యూనిట్లు,152 కంట్రోల్ యూనిట్ లు, 46 వి.వి. ప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలో 3 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు అదనపు సప్లిమెంటరీ ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 676 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్లు, 13 వివి ప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 770 బ్యాలెట్ యూనిట్లు, 60 కంట్రోల్ యూనిట్లు, 20 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 754 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్లు, 13 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రపర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన బిజెపి

**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి :** కేంద్రంలో పది ఏండ్లు అధికారంలో ఉన్న మోదీ సర్కార్ మోసపూరిత మాటలకు కాలం చెల్లిందని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండవ సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లింగం రవి అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి అరుణా పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రాంత యువతీ యువకులకు 65వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అఖిల భారత యువజన సమాఖ్య భగత్ సింగ్ ఆశయ సాధనలో భాగంగా యువజన సంఘం ఏర్పాటు చేసి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండినటువంటి యువతీ యువకులకు యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత అఖిల భారత యువజన సమాఖ్యది అని, విద్య వైద్యం ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమించి మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అని పిలుపునిచ్చారు.